# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి
- ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ
- అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం



బుధవారం | 25 | మార్చి | 2026 ◆ పేజీలు : 6




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2 లో..

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే... డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

## టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- 94 గ్రామాలలో వంద రోజుల పాటు ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం
- ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించినకార్యక్రమంలో జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు

మిగతా 2 లో...

## డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయం

- పోలీస్ కమిషనర్




ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి : డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమం ముదిగొండ మండలం మేడేపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంచి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కి బానిసలూ కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు. మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి

మిగతా 2 లో...

## శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో ఫోటో ఆవిష్కరణ



**చింతకాని.మర్చి 24ప్రజా జ్యోతి** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ బోనకల్ రోడ్డు ఖమ్మం వారి ఆధ్వర్యంలో సీతంపేట పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు లక్ష్మీ నరసింహ స్వామి వారి ఫోటో ఆవిష్కరణ పూజా కార్యక్రమం పానకం వితరణ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్ అమృత హస్తములతో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆర్య వైశ్య సమాజం సభ్యులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ,జిల్లా కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహాసభ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ తేలుకుంట్ల ధనంజయరావు, చింతకాని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు నాగు బండి వెంకటనారాయణ. కొదుమూరు భద్రయ్య, డోకు పూర్తి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి... )

వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఫ్యాషన్ గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టికేంద్రీకరించాలని, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గంజాయి, గ్రామాల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే 1908 లేదా పోలీస్ వారికి తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి, నార్కోటిక్ ఏసీపీ సోమ నాథం, ఎస్సై సంతోష్,సామినేని వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు, చెరుకుపల్లి జగన్నాథం సర్పంచ్ మేడిపల్లి, తోట వెంకటేశ్వర్లు సర్పంచ్ కట్టుకూరు, కందుల బాలచందర్ వెంకటాపురం సర్పంచ్, పాల్గొన్నారు.

## ఖమ్మం కోర్టులో బిఆర్ఎస్ నేతలు హాజరై ఫైన్ చెల్లించడం జరిగింది



**ఖమ్మం..మార్చ్ 24 ప్రజా జ్యోతి టౌన్ ప్రతినిధి** మాజీ ముఖ్య మంత్రి వర్యులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అక్రమ నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కక్షసాధింపు చర్యలు చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర పార్టీ మరియు మాజి మంత్రవర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పిలుపు మేరకు ఖమ్మంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం నగర BRS పార్టీ అధ్యక్షుడు పగడాల నాగ రాజు మరియు వెంకట్ ఉపేందర్ ని అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం జరిగింది.ఇదే FIR లో కిరణ్, అశోక్, ఈశ్వర్ పేర్లు కూడా చేర్చడం జరిగింది. ఇది సరిపోక షకీనా, వీరేందర్, సత్తార్ మియా, నగేష్, మాధవి, అల్లకుంట రవి, దుర్గాప్రసాద్ లపై కూడా అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ రోజు ఖమ్మం కోర్టులో హాజరై ఫైన్ చెల్లించడం జరిగింది.ఈ నిరంకుశ ప్రభుత్వానికి భయపడేది లేదు. మా పోరాటం ఆగేది లేదు. పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ, ఇచ్చిన హామీలు ప్రజలకు చేరేవరకు మిమ్మల్ని ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో నిలదీస్తూనే ఉంటాం.

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరిస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునకోల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని, డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు. డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు.పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని,ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని,ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు,మహిళా సంఘాలు,పంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు.పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు.మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు,తల్లిదండ్రులు,విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ,మాదకద్రవ్య నివారణ సంస్థలు,సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు.డ్రగ్స్ కు బానిసలైతే డి–అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు.సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సిగరెట్, మద్యం,గంజాయి డ్రగ్స్ సేవకం వల్ల మన ఆరోగ్యం పాడవుతుందని మేయర్ తెలిపారు. స్కూల్ స్థాయి నుంచి చాక్లెట్ల రూపంలో గంజాయి అలవాటు చేసేందుకు కొందరు దుర్మార్గులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మేయర్ సూచించారు. యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని, డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారిందని, డ్రగ్స్ నివారణకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల మన ఆరోగ్యం కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని, దేశ భవిష్యత్తు యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విద్యా శాఖ సీఎంఓ ప్రవీణ్ కుమార్,అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు,యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ., అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు,పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు.పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందా లు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచిం చారు. జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేం దుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మె నూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యు లర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు.సంబంధిత అధికారులతో సమ న్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యు త్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపా రు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి... )

నీరజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.టీవీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు.ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ,కార్పోరేషన్,పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు.94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీనీ నిరోధించవచ్చని అన్నారు. టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఇంటింటికీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. టీబీ వ్యాధిపట్ల ఎటువంటి భయాందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, దీనిని మనం నివారించవచ్చని, వ్యాధి వ్యాప్తి చెందినప్పటికి సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని అన్నారు.టీబీ వ్యాధి వ్యాప్తి చెందితే వెంటనే చికిత్స అందించాలని, బయటకు చెప్పకుండా ఆలస్యం చేస్తే పరిస్థితి ఆందోళనకర పరిస్థితికి చేరుకుంటుందని అన్నారు. పోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ టీబీ వ్యాధికి ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని, టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు.కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రామారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.వేణుమాధవ్,జిల్లా టిబి నియంత్రణ అధికారి డా.సుబ్బారావు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

- యువత కు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం
- కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి





**నేలకొండపల్లి మార్చి 24, ప్రజా జ్యోతి:**గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, సూర్యాపేట, నల్లగొండు జిల్లాల స్థాయి లో జరిగే పోటీలకు పెద్ద మెత్తంలో జట్టులు పాల్గొన్నారు. నేల కొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించటం వలన ' వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత, విద్యార్థులకు చదవు తో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. 'ఈ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల పట్ల ఆసక్తి ఉందని గ్రహించినట్లు తెలిపారు. నేలకొండపల్లి లో మిని స్టేడియం ఏర్పాటు కు తన వంతుగా అవసరమైన సహాయం చేస్తానని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టి కి తీసుకెల్లి ఏర్పాటు కు కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ స్థాయి లో నాలుగు జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిర్వహాకులు వార్డు సభ్యుడు కొడిరెక్క వినోద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు,వెంకన్న, పసు పులేటి ఉపేందర్, బొందయ్య, మైశా శంకర్, రాయపూడి రోహిత్, జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి శేఖర్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జున్రావు.. వివిధ పంచాయతీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలానికి 24 హైమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు

- ఎమ్మెల్యే రామదాస్ నాయక్ కు కృతజ్ఞతలు మేదరి టోనీ.



**కారేపల్లి, మార్చి 24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల అభివృద్ధికి మరొక ముందడుగు పడింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా మండలానికి మొత్తం 24 ఐమ్యాక్స్ సెంట్రల్ లైట్లు మంజూరు చేశారు. ఈ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలలో రాత్రి సమయంలో వెలుతురు మెరుగుపడటంతో పాటు ప్రజల భద్రతకు కూడా ఎంతో ఉపయోగపడనుందని సింగరేణి సర్పంచ్ మేదరటోని (వీర ప్రతాప్) మంగళవారం విలేకరులతో అన్నారు.ఈ సందర్భంగా సింగరేణి సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు,మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.మండల,గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు

- ఎన్నికల సమయంలో ఇచ్చిన గిరిజనుల హామీలను విస్మరించారు.



**నేలకొండపల్లి, మార్చి 24 ప్రజా జ్యోతి:**గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరికాదని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండలం లోని శంకరిగిరితండా లో మంగళవారం గిరిజన మోర్చా మండల కమిటి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గిరిజన తండాలలో సమస్యలు తాండవిస్తున్న పాలకులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. నేటికి గుడిసెలలో జీవనం సాగిస్తున్నారని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ గిరిజనుడు కు ఇంటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. గిరిజనులను మోసం చేస్తున్న ప్రభుత్వం పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. తండాల ను పంచాయతీలు గా చేసి నిధులు ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. వెంటనే తండాలకు ప్రత్యేక నిధులు ద్వారా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల న్యాయమైన పోరాటాలకు బీజేపీ అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు మూడు రమేష్, బానోత్ శ్రీను, తేజావత్ హనుమంత్, సిద్దార్ధ, బానోత్ పవన్, తేజావత్ గోపిచంద్, బీజేపీ మండల ఉపాధ్యాక్షుడు కొండా హర్షవర్ధన్, పుట్టా సత్యనారాయణ, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

## చీమలపాడు ఎంఎల్ హెచ్ పికి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు



**కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి:** 100 రోజుల 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రచారంలో భాగంగా,క్షయవ్యాధి నిర్ధారణ న్యాట్ టెస్టింగ్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను ఖమ్మం జిల్లా నుండి 'బెస్ట్ డిస్ట్రిక్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ఎంఎల్ఎచ్ పీ గా విధులు నిర్వహిస్తున్న చెట్టిపోగు కళ్యాణి అందుకుంది.జిల్లా కేంద్రంలోని డిటిసి కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ వేణుమాధవ్,జిల్లా టీబీ నివారణ అధికారి సుబ్బారావుల చేతుల మీదుగా కళ్యాణికి అవార్డు తో పాటు ప్రశంసాపత్రాన్ని ప్రధానం చేశారు.ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న కళ్యాణిని మండల వైద్యాధికారులు సురేష్,శ్రేష్ట సాఫల్య,రత్న మనోహర్, హెల్త్ సూపర్వైజర్లు తోటి వైద్య సిబ్బంది అభినందించారు.

## రహదారిని పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

- నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం ఉండాలి
- ఆర్ అండ్ బి ఈ ఈ.



**కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి:** సీసీ రహదారి నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని ఆర్ అండ్ బి ఈ ఈ ఎం. పవార్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్ సమీపం నుంచి రైల్వే గేట్ వరకు నిర్మాణంలో ఉన్నసీసీ రహదారి పనులను మంగళవారం ఆర్ అండ్ బి జిల్లా అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలవర్టు ప్రక్కన జరిగిన పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా రహదారి పనులు జరగకపోతే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించారు. వాటర్ క్యూరింగ్ సక్రమంగా ఉండాలని పనులు నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ ది అన్నారు. రహదారికి సంబంధించి పెండింగ్ పనులు నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమేష్, ఏ ఈ.జి.ప్రవీణ్ వర్క్ ఇన్స్పెక్టర్ రాంబాబు, సిబ్బంది తావుర్య తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మట్టా



**వేంసూరు మార్చి 24 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం కందుకూరు గ్రామం లో కాంగ్రెస్ నాయకులు కొప్పుల వెంకటేశ్వర రెడ్డి నాయనమ్మ కొప్పుల చిట్టెమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం మరియు కందుకూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం

- డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం,పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సముచిత గౌరవం, పదవులు లభిస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ సిటీ మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణతో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకులకు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.మైనారిటీల పాత్ర: కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో మైనారిటీ సోదరుల పాత్ర చిరస్మరణీయమని,సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యకర్తలే పునాది:సామాన్య కార్యకర్త కూడా ఉన్నత పదవులను అధిరోహించే అవకాశం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆయన కొనియాడారు.నగర మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నూతి సత్యనారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మహమ్మద్ ముక్కరం మహమ్మద్ ఆవేజ్ ఖాద్రి,మాధవ రావు, అనిల్,సయ్యద్, మహమ్మద్ సయ్యద్, ఫరేఖదిరి,, సాహెబ్ జకీర్ షేక్ రియాజ్,షేక్ రసీం,మహమ్మద్ జమీల్, అఖిల్,,సోహెల్,మహమ్మద్ జానీ, సయ్యద్ గౌస్ సేవాదళ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో కోవెలశ్రీ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ కాశీన కిషోర్ కుమార్ యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం లో భాగం ఎర్రుపాలెం, మధిర, వైరా ఖమ్మం రూరల్, తల్లాడ, పెనుబల్లి మండలాలలో యువతకు యువ మండల్ వికాస్ అభియాన్ గురించి అవగాహన కల్పించి వారితో మైభారతలో రిజిస్ట్రేషన్ చేపించడం జరిగింది. ఆయా మండలాలు యువతకు అవగాహన కల్పించడం జరిగింది ఎర్రుపాలెం సర్పంచ్ ఎన్ అశ్విని, ఏపీఎం హరి నారాయణ , ఎంపీడీఓ సురేందర్ సహకారంతో ఈ అన్ని మండలాల నుంచి యువతను పిలిపించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మైభారత్ తరఫున స్పోర్ట్స్ కిట్లను అందించడం జరిగింది. కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించినందుకు ఎన్ అశ్విని మరియు ఏపీఎం హరి నారాయణ సర్పంచ్ కు ఆ గ్రామం యొక్క యువతకు మైభారత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





సత్తుపల్లి మార్చి24(ప్రజా జ్యోతి)పట్టణంలోని యుపిఎస్ రోడ్ లో గల ఎంపీపీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. చిన్నారుల డ్యాన్సులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక ప్రాధాన్యత అందిస్తూ, విద్యారంగంలో ఉన్నత చదువులకు ప్రయారిటీ ఇస్తూ, మధ్యాహ్నం సన్న బియ్యంతో,నాణ్యమైన భోజనం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి గెలుపొందిన నాటి నుండి,నేటి వరకు ప్రతి హాస్టల్ తయారుచేసిన ఆహారాన్ని తనిఖీ చేసి, మేము కూడా రుచి చూసి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విధంగా చర్యల చేపట్టామని అన్నారు. మేము ఈ స్థాయిలో ఎదగటానికి సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో చదివి ఉత్తమ ర్యాంకులు తెచ్చుకున్న వాళ్లకి మరియు టాలెంట్ టెస్ట్ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాజేశ్వరరావు,సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు మానస రాము, నసీమాబ్ షరీఫ్, హకీమ్, జగన్నాథం శ్రీను పట్టణ కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

- సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి



కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి: దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి(2029) కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి పేరుతో నియోజకవర్గం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సింగరేణి పదం తెలియని వారు భారతదేశంలోనే బహుశా ఉండకపోవచ్చు ఎందుకంటే సింగరేణి గ్రామం సమీపంలో మొట్టమొదటగా బొగ్గు బయటపడగా,సింగరేణి గ్రామం పేరునే తన సంస్థకు పెట్టుకున్న సింగరేణి కాలరీస్ సంస్థ దేశవ్యాప్తంగా బొగ్గును వెలికితీస్తుండడంతో ఈ గ్రామం పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతుంది.అలాంటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి గ్రామాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ సింగరేణి గ్రామం పేరుతోనే నియోజకవర్గం ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాల ప్రజల కలను ప్రస్తుత పాలకులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 శాసనసభ రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉండగా,నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఖమ్మం జిల్లాకు మరో రెండు నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి పేరుతో శాసనసభ నియోజకవర్గాన్ని సింగరేణి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.సింగరేణి కామేపల్లి రఘునాధపాలెం మూడు మండలాలతో కలిపి లేదా సింగరేణి కామేపల్లి ఏన్కూరు ఈ మూడు మండలాలను కలిపి సింగరేణి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ఎంతో చారిత్రక నేపద్యం ఉన్న సింగరేణి గ్రామానికి సముచిత న్యాయం చేసినట్లు అవుతుంది.అంతేగాక సింగరేణి అనే పేరు బొగ్గుగనుల సంస్థ పేరు మాత్రమే అని భావిస్తున్న ప్రజలకు కూడా సింగరేణి అనే పేరుతో ఒక గ్రామం ఉందని,ఆ పేరునే బొగ్గు గనుల సంస్థకు నామకరణం చేశారని విషయం దేశవ్యాప్తంగా చాటి చెప్పినట్లు అవుతుంది.అలాగే సింగరేణి నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు కూడా సహకరిస్తే సింగరేణి నియోజకవర్గం ఏర్పడడం అంత కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు.

## రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంబూరి దయాకర్ రెడ్డి



నేలకొండపల్లి, మార్చి 24 ప్రజా జ్యోతి:నేలకొండపల్లి మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వాకా రంగయ్య కుటుంబ సభ్యులను రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి పరామర్శించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,జెర్రిపోతుల అంజని,బచ్చల కూరి నాగరాజు,రోహినాద్, వెంకటేశ్వర్లు , కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపానం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది

- కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు





కల్లూరు మార్చి 24 : (ప్రజా జ్యోతి కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మత్తు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. తాహశీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ, ఉన్నత చదువులు చదివి జీవితం లో ఎదగాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్న విద్యార్థులు మత్తుకు బానిసై జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు డ్రగ్స్ వ్యతిరేక ఏపీ సభ్యులు, కల్లూరు పి ఈటి పసుపులేటి వీర రాఘవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాల అంచున నిలిచిన తల్లి ,శిశువు

- యశోద మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం




ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం,అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకార్న్యుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్, సిస్టోస్కోపీ, యూరెటెరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ ఐ సి యు లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సి పి ఎ పి ద్వారా శ్వాస సహాయం, జాండిస్‌కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం,ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ, “ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు” అన్నారు.డా.సత్యప్రియ సాహూ మాట్లాడుతూ,ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు” అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి బాధ్యత తహశీల్దార్

- కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు
- కల్లూరు మండలంలో డ్రగ్స్ పై ఉక్కు పాదం ఎస్సై డి. హరిత





**కల్లూరు మార్చి 24; ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయమని డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తుందని ప్రతి ఒక్కరం బాధ్యతగా నివారించేందుకు ముందడుగు వేయాలని కల్లూరు తాహశీల్దార్ పులి సాంబశివుడు అన్నారు. మంగళవారం కల్లూరు మున్సిపాలిటీలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కల్లూరు ఎస్సై డి. హరిత ఆధ్వర్యంలో కల్లూరు మండల వ్యాప్తంగా డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపి తీసుకునే వారిని, ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఒక్కసారి డ్రగ్స్ కేసులో ఎవరైనా అమ్మిన కొనిన లేక ప్రోత్సహించిన అట్టివారికి 20 సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందని సగం జీవితం నాశనం అవుతుందని కల్లూరు మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలతో సహా ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణగా మనందరం కలిసికట్టుగా నియంత్రించాలని ఎక్కడైనా అమ్మిన మీ అందరికీ అనుమానం వచ్చిన వెంటనే 1908 కి ఫోన్ చేయాలని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులలో ముందడుగు వేసి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని చదువులతోనే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ఎందరో మహిళలు మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నత స్థాయి ఉద్యోగాలలోను పోరాటాలలోను జీవిత ఆశయాలలోనూ మహిళా శక్తి చాలా ఎదిగినదని వారందరికీ నిదర్శనంగా వారిని ఆదర్శంగా తీసుకొని మనం అందరం కలిసి డ్రగ్స్ నియంత్రించి చదువులపై శ్రద్ధ చూపి తల్లిదండ్రుల యొక్క ఆశలకు అనుగుణంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సి డి పి ఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ మత్తును వదిలి భవిష్యత్తు లో ఒదిగి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలని భావితరాల భవిష్యత్తు బంగారు బాతుకు నిలయంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డ్రగ్స్ నియంత్రణ ఎస్సై శ్రీకాంత్ అంగన్వాడీ సూపర్వైజర్లు భవాని సంధ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తుంది

- సర్పంచ్... కాకర్ల రేవతి





**సత్తుపల్లి మార్చి24(ప్రజా జ్యోతి)**డ్రగ్స్ వలన విద్యార్థి జీవితాలు అంధకారంలోకి పోయి,వారి ఆశయాలు అడవి ఆశలు అవుతాయని గంగారం సర్పంచ్ కాకర్ల రేవతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాప్తంగా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా, విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మంచి చెడులు ఉంటాయి కాబట్టి,మంచిని మాత్రమే స్వీకరించాలని, చెడును వదిలివేయాలని, విద్యార్థి దశలోనే మంచి గోల్ పెట్టుకుని చదివితే భవిష్యత్తు బంగారు మాయం అవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. డ్రగ్స్ వాడటం వలన విద్యార్థుల భవిష్యత్తు చిత్తు అవుతుందని తెలుసుకునే లోపలే ప్రాణాలే కోల్పోతారని,డ్రగ్స్ జోలికి వెళ్ళవద్దని తెలియజేశారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చే యించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు ఎస్ ఐ లు వీర ప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది, ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్ టియుసి నూతన ఫిట్ సెక్రటరీగా నగేష్



**సత్తుపల్లి మార్చి24(ప్రజా జ్యోతి)**మినిమం వేజెస్ చైర్మన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సూచనలు మేరకు జేవియర్ సిహెచ్పీ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ ఎర్రవల్లి నగేష్, సేఫ్టీ కమిటీ మెంబర్లు సోమశేఖర్ లను ఐఎటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మంగళవారం పలువురికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా ఉంటామని, ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిమ్ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ దొడ్డిపల్లి రమేష్,డిఎల్ఆర్ ఇంచార్జ్ మురళీకృష్ణ,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీరత్న, సేఫ్టీ కమిటీ మెంబర్లు లు చంద్రగిరి మోహన్, బండి రామకృష్ణ, వేణునాథ్, యశ్వంత్ రెడ్డి, సుదర్శన్ ఇక్బాల్ డీఎల్ఆర్ సెక్రెటరీ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల వ్యాప్తంగా గ్యాస్ దందా

- అధిక ధరలు, బ్లాక్ మార్కెటింగ్స్ జనాల్లో ఆగ్రహం

**పాలేరు ఆర్. సి మార్చి 24 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల వ్యాప్తంగా హెచ్పీ మరియు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తూ, బ్లాక్ మార్కెటింగ్ జరుగుతున్నట్లు మండల ప్రజలు, నాయకులు ఆరోపిస్తున్నారు. గ్యాస్ సిలిండర్లను సాధారణ ధరలకు ఇవ్వకుండా రూ.1100 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మండల ప్రజలు,నాయకులు,పేర్కొంటున్నారు. బుకింగ్ చేసినప్పటికీ సమయానికి గ్యాస్ ఇవ్వకుండా ఆలస్యం చేసి, అత్యవసర సమయంలో మాత్రమే అధిక ధరలకు అందిస్తున్నారని తెలిపారు. ఈ దందా కూసుమంచి మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని పరిస్థితిని బట్టి వేర్వేరు ధరలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా హెచ్పీ,ఇండియన్ గ్యాస్ కూసుమంచి లో బ్లాక్ లో వారే స్వయంగా విక్రయిస్తున్నారని గ్యాస్ ఏజెన్సీల అక్రమాలను తీవ్రంగా ఖండించాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సత్తుపల్లి ఏరియా స్ట్రక్చర్ కమిటీ సమావేశం

- ఏరియా ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఐఎన్టీయూసీ



**సత్తుపల్లి మార్చి24 (ప్రజా జ్యోతి)**సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎంకార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి డిస్పెన్సరీ లో గైనకాలజిస్ట్ డాక్టర్ను నియమిస్తూ డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి జీ.ఎం కార్యాలయంలో వివిధ డిపార్ట్మెంట్ల మ్యాన్ పవర్ ఏర్పాటు ముఖ్యంగా పర్సనల్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి వార్షిక ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి నుండి అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి రవాణా జరుగుతున్న సందర్భంగా ఏరియా ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని మరియు 75 % ప్లేడేలు ఇవ్వాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం ) , రామ కృష్ణ ( ఎ జి ఎం సివిల్ ) , మోహన్ రావు ( పర్సనల్ ఆఫీసర్ ) , ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ ) , సోమశేఖర్ ( డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , రాజేశ్వరరావు ( మేనేజర్ , జే.వి.ఆర్ ఓసి ) , రామకృష్ణ ( మేనేజర్ , కిష్టారం ఓసి ) , అభిలాష్ ( సెక్యూరిటీ ఆఫీసర్ ) , సివిల్ ఇంజనీర్ రవికుమార్ , నరసింహారావు ( ఏ సీ.ఎమ్.ఓ , డిస్పెన్సరీ ) ఇతర అధికారులు , ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు కోటేశ్వరరావు , క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- యువతకు ఈగల్ టీం ఏసీపీ శివం నాయుడు పిలుపు.

**పాలేరు ఆర్. సి మార్చి 24 ప్రజా జ్యోతి**ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జీళ్ళచెర్వు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం ఏసీపీ శివం నాయుడు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ అనే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని, ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. చదువుకునే వయస్సులో యువత చెడు అలవాట్లకు బానిసలవకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.సర్పంచ్ అయిత గాని వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు లోనవ్వకుండా చదువు క్రీడల వైపు మరలాలని ఆమె తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి మాట్లాడుతూ డ్రగ్స్ అనే సామాజిక ముప్పు నుండి యువత దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం చదువుపై దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సూచించారు. కూసుమంచి ఎస్.ఐ నాగరాజు మాట్లాడుతూ కొంతమంది యువకులు చెడు స్నేహాల కారణంగా మత్తు పదార్థాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యువతతో కలిసి “డ్రగ్స్‌కు నో చెప్పండి – ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం” అనే ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఎంఈఓ రాయల వీరస్వామి, ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నిర్వాహకులు ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రకృతి వనాన్ని విషసర్పాలకు నిలయంగా మార్చిన వైనం





**ఖమ్మం వైరా మార్చి 24 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని పుణ్య పురం గ్రామంలో ప్రకృతి వనం ప్రజల్ని ఎక్కిరిస్తుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. గ్రామ ప్రజలు మానసిక ఉల్లాసం కోసం సేద తీరటానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వనాలను, ఏర్పాటు చేయడం జరిగింది. నర్సరీకి అయ్యే ఖర్చుని ప్రభుత్వం విడుదల చేస్తుంది. అయితే ప్రభుత్వ లక్ష్యానికి గండికోడుతూ పుణ్యపురం గ్రామపంచాయతీ నిర్లక్ష్యం వల్ల ప్రకృతి వనం పాములు, తేళ్లుకు నిలయంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రగతి పేరుతో 99 రోజుల అభివృద్ధిలో భాగంగా గ్రామాలను, మున్సిపాలిటీలను సుందరీకారణ చేస్తున్న తరుణంలో, పుణ్యపురం పంచాయతీలో మాత్రం, అభివృద్ధి కుంటి నడకతో సాగుతుంది. డ్రైనేజీలు గడ్డితో నిండుగా ఉన్నాయి 99 రోజుల ప్రజాభివృద్ధి నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని, గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## గురుకుల ఫలితాల్లో 'ఆజాద్' జయభేరి

- 35 మంది పరీక్ష రాస్తే 34మందికి సీట్లు
- హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం
- కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు

**పాలేరు ఆర్.సి మార్చి24ప్రజా జ్యోతి** గురుకు పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. గతనెలలో వెలువడిన నవోదయ ఫలితాలలో 24 సీట్లు సాధించిన ఆనందం మరువక ముందే మంగళవారం విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు చదువుతున్న 35మంది విద్యార్థులలో 34మంది సీట్లు సాధించి తమ విద్యార్థులు జయభేరి మోగించి జయహో ఆజాద్ అని చాటి చెప్పారని తెలిపారు.

**ప్రముఖ పాఠశాలల్లో సీట్లు కైవసం...** తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన 35మంది విద్యార్థులకు 34మంది రాష్ట్రంలోని ప్రముఖ గురుకుల పాఠశాలలైన సర్వేల్, చౌటుప్పల్, ఏన్కూర్, బూర్గంపహాడ్, వైరా, ముదిగొండ, రఘునాథపాలెం తదితర గురుకులాలలో సీటు సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ ఈ ఘనతకు కారణమైన తమ పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు ఫణంగా పెట్టి మాకు అప్పగించిన తల్లిదండ్రులకు వినమ్రంగా అభినందనలుతెలుపుకుంటున్నామన్నారు. ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, యాజమాన్యం అకుంఠిత కార్యదక్షత తోడైతేనే ఇదంతా సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయ పరంపర రాబోయే విద్యాసంవత్సరానికి కూడా ఇలాగే కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

- ఈగిల్ టీం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైదులు
- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి



**చింతకాని మార్చి 24ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం అవుతుందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైదులు తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగులవంచ హై స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో సర్పంచ్ నారగాని రాంబాయి, ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈగిల్ టీం డీసీపీ సైదులు ట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని,డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని,కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని,ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని డీసీపీ అన్నారు. డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు.డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్,టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు. పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని,ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని,ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు,మహిళా సంఘాలు,పంచాయతీ కార్యదర్శులు,ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని డీసీపీ తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని డీసీపీ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని,విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు,ఆరోగ్య శాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. డ్రగ్స్కు బానిసలైతే డి–అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.సిగరెట్,మద్యం, గంజాయి డ్రగ్స్ సేవకం వల్ల మన ఆరోగ్యం పాడవుతుందని మేయర్ తెలిపారు.స్కూల్ స్థాయి నుంచి చాక్లెట్ల రూపంలో గంజాయి అలవాటు చేసేందుకు కొందరు దుర్మార్గులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని... సూచించారు.యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని,డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారిందని, డ్రగ్స్ నివారణకు పోలీసు,ఎక్సైజ్ శాఖలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు.డ్రగ్స్ వాడకం వల్ల మన ఆరోగ్యం కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని,దేశ భవిష్యత్తు యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్,ఐకేపీ సీసీ భాస్కర్,పంచాయతీ కార్యదర్శి బుద్ధె చిరంజీవి,హై స్కూల్ ఇన్చార్జి హెడ్ మాస్టర్,వార్డ్ సభ్యులు, బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి,గ్రామ సమాఖ్యల అధ్యక్షురాళ్ళు,పల్లె దవాఖానా డాక్టర్,ఏ యన్ యం సుజాత, ఐకేపీ విఓఏ లు,ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు,ప్రజలు,యువతీ యువకులు, విద్యార్థిని, విద్యార్థులు,ఇంటిగ్రేటెడ్ వసతి గృహ అధికారులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- యువతకు డీఎస్పీ శివంనాయుడు పిలుపు
- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో
- భాగంగా విద్యార్థులకు అవగాహన





**పాలేరు ఆర్.సి మార్చి 24 ప్రజా జ్యోతి** విద్యార్థి దశనుంచే డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శివంనాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99రోజులు నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా మంగళవారం కూసుమంచి, నాయకన్ గూడెం, నర్సింహులగూడెం,జీళ్ళచెర్వు గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ ల ఆధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో డీఎస్పీ, ఎంఈవో, ఎంపీవో, ఎస్.ఐ ఎక్సైజ్ ఎస్.ఐ తదితరులు విద్యార్థులకు మత్తు పదార్థాలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివంనాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి ఒక్కసారి అలవాటు పడితే మరణమే ఆఖరు అని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. స్కూల్ స్థాయిలో విద్యార్థులకు అవగాహన ఉంటే రేపు భవిష్యత్తులో కళాశాల స్థాయిలో స్నేహాలవల్ల పార్టీలు, పబ్బులు, క్లబ్బులు, రెస్టారెంట్లు, మత్తు పానియాలు, మత్తు పదార్థాల వరకు వెళతారని, అందుకోసమే ముందస్తుగా విద్యార్థిస్థాయిలో అవగాహన ఉంటే భవిష్యత్తు బంగారంలా మార్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, నిర్మూళన విషయంలో ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టు పడితే 20సంవత్సరాలు జైలుశిక్ష పడుతుందని, బెయిల్ మంజూరు కాకుండా పీడీయాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకవేళ మన పరిసరాలలో ఎవరైనా అల్లరి మూకలు, డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడుతున్నారని, సరఫరా చేస్తున్నారని సమాచారం తెలిస్తే ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ 1908కు కాల్ చేసి సమాచారం ఇస్తే మీ వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. వెంటనే మా టీం అక్కడకు చేరి నిఘా వేసి పట్టుకుని కటకటాలపాలు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీవో రాజారావు మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటే వారి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా యువతతో కలిసి "డ్రగ్స్కు నో చెప్పి.. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి, కూసుమంచి ఎస్.ఐ నాగరాజు, ఎంపీవో రాజారావు, ఎక్సైజ్ ఎస్సై హేమలత, కూసుమంచి అదనపు ఎస్.ఐ దివ్య, గ్రామ పంచాయతీ సర్పంచులు కొండా క్రిష్ణవేణి, అయిత గాని వెంకటరమణ, శ్రీలత, సైదమ్మ ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.